

ప్రొ॥డి.ఎం, రవి ప్రసాద్
చైర్మెన్ & మేనేజింగ్ డైరెక్టర్

నిజం మా నైజం

# మెరిట్

గురువారం, 19 డిసెంబర్ 2024

తెలుగు జాతీయ దినపత్రిక



విలేకరులు కావలెను

MERIT TV

MERIT BROD COSTING PVT

జిల్లాల వారీగా జిల్లా ఒక్కంటికి డిస్టిక్ డైరెక్టర్, మరియు స్టాఫ్ రిపోర్టర్లు నియోజకవర్గ ఇన్చార్జీలు మండలాల వారీగా మండల రిపోర్టర్లు తదితరులకు అవకాశం కలదు ఆసక్తి గలవారు మాత్రమే సంప్రదించండి.

9390143786



ఎడిటర్ : రాజు పటేల్ పెంచాల (Sr.Journalist) MERIT BROD COSTING PVT LTD. CIN.U2219TG2017PTC120821

Hydrabad, ananthapoor, guntur, nellore, rajamandri, rajamahendravaram,Suryapet,siddipet, warangal, Karimnagar, kammam, Kurnool, Kadapa, nizamabad, vizag, Vijayawada, Tirupathi, Chennai, Bengaluru.





FOREVER MATRIMONY

Offer. Offer registration fee only 1000/-

ప్రతి జిల్లాలో మీ అభిరుచికి అనుగుణంగా తగిన చక్కని సాంప్రదాయమైన వధూవరులను ఒక్క క్లిప్తోతో సొంతం చేసుకోండి. Just once click www.forevermatrimony.in అన్ని అన్ని వర్గాల అన్ని కులాల అన్ని మతాల వారికి అనువైన ప్రాంతాలలో తగిన సంబంధాలు ఇక్కడ పొందుపరచబడినవి అన్వేషణ కొనసాగించండి

మరిన్ని వివరాలకు కాల్ చేయండి

9676488007




# మోదీ-కేసీఆర్ బొమ్మాబొరుసు

## అదానీ వ్యవహారంపై టీపీసీసీ 'చలో రాజ్ భవన్' నిరసన ర్యాలీ

## రోడ్డుపై బైఠాయించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు

హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ :

అదానీ ఆర్థిక అవకతవకలు, మణిపూర్ అల్లర్లపై కేంద్రం వైఖరికి నిరసగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్ భవన్'కు పిలు పునిచ్చారు. పీసీసీ ప్రెసిడెంట్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి రాజ్ భవన్ వరకు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీ లు, కాంగ్రెస్ నేతలు ర్యాలీగా వెళ్లారు.

**రోడ్డుపై బైఠాయించిన సీఎం రేవంత్ రెడ్డి**

కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాజ్ భవన్ వరకూ వెళ్లారు.అనంతరం రాజ్‌భవన్ సమీపంలో రోడ్డుపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నేతలు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం మాట్లా డిన సీఎం రేవంత్ రెడ్డి..అదానీ-మోదీసంబంధం దేశ ప్రతిష్టను దెబ్బతీస్తుందని ఆరోపించారు. దేశంలో వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వా ల్సిన పరిస్థితి సృష్టిం చారని మండిపడ్డారు. అదానీ అవక తవకలపై జేపీసీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదానీ విషయంలో ప్రధాని మోదీ కనీసం మాట్లాడటానికి కూడా సిద్ధపడడం లేదని విమర్శిం చారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్టను కాపాడిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని దుయ్యబట్టారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువు ను తాకట్టుపెట్టారన్నారు. అదానీ సం స్థలు అమెరికాలో లంచాలు ఇవ్వ జూపా యని, అదానీపై చట్టప్రకారం చర్యలు తీసుకోవా లని ఎఫ్‌బీఐ నివేదిక ఇవ్వడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుందని ఆరోపించారు. దేశం పరువును తీసిన అదానీపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. అదానీ అవినీతిపై చర్చకు, జేపీసీకి కేంద్రంలోని బీజేపీ సిద్ధంగా లేదని రేవంత్ ఆరో పించారు. జేపీసీ వేస్తే అదానీ జైలుకి వెళ్లాల్సి వస్తుందని, ఆయన్ను కాపాడేం దుకు ప్రధాని మోదీ ప్రయత్నిస్తు న్నారని ఆరోపించారు. ఈ అంశంపై జేపీసీ వేయక పోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తామన్నారు.







**బీఆర్ఎస్ బీజేపీకి లొంగిపోయింది**

"బీఆర్ఎస్ నేతలు సన్యాసులు, వాళ్లు చెయ్యరు, మేము చేస్తే తప్పు పడుతారు. మేము నిరసన చేస్తుంటే మమ్మల్ని అవ హేళన చేస్తున్నారు. బీఆర్ఎస్ అదానీ, మోదీకి లొంగిపోయింది. అందుకే ఇలాంటి నిరసనలను తప్పు పడు తున్నారు. బీఆర్ఎస్ కు కనీస నైతిక హక్కు లేదు. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు, ఈ కార్యక్ర మాన్ని దేశ భవిష్యత్తుకు, ప్రజల సంక్షే మానికి బాధ్యత వహిస్తున్నారు. అరెస్ట్‌ల నుంచి తప్పించుకోవడానికి బీజేపీకి బీఆర్ఎస్ లొంగిపోయింది. అందుకే అదానీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదు"
– సీఎం రేవంత్ రెడ్డి

మోదీ-కేసీఆర్ ఇద్దరూ వేర్వేరు కాదని, ఇద్దరూ నాణానికి బొమ్మాబొరుసు అని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. బీఆర్ ఎస్‌కు చిత్తశుద్ధి ఉంటే అదానీ అవినీతిపై జేపీసీకి డిమాండ్ చేయాలన్నారు. ఈ విషయంపై బీఆర్ఎస్ కోరితే అసెంబ్లీలో చర్చకు అనుమతిస్తామన్నారు. అదానీ అవినీతిపై జేపీసీ కోసం శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేద్దామన్నారు.

*అదానీ ఆర్థిక అవకతవకలు, మణిపూర్ అల్లర్లపై కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు చలో రాజ్ భవన్ కు పిలుపునిచ్చారు. రాజ్‌భవన్ వద్ద రోడ్డుపై బైఠాయించి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ నేతలు నిరసన తెలిపారు*

# సీఎంపై కేసు పెట్టాలి

## మాజీ మంత్రి హరీశ్ రావు



హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ :

బీఆర్ఎస్ నేతలపై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ లేనిపోని కేసులు పెడుతున్నారని, కానీ స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ఈరోజు నగరంలో ధర్నా పేరుతో ట్రాఫిక్ జామ్‌కు కారణమయ్యారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ట్రాఫిక్ జామ్ చేసినందుకు గాను చట్టానికి, రాజ్యాంగా నికి లోబడి సీఎంపై సీవీ ఆనంద్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. చట్టం అందరికీ సమానమైనది నిజమే అయితే.. చట్టం కాంగ్రెస్ పార్టీకి చుట్టం కాకపోతే... ఈరోజు సీఎంతో పాటు ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలందరి పైనా కేసు నమోదు చేయాలని సవాల్ చేశారు.

**డ్రంకెన్ డ్రైవ్ టెస్టులు నిర్వహించాలి**

అసెంబ్లీకి వచ్చే సభ్యులకు డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించాలని హరీశ్ రావు అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన వ్యాఖ్యలపై కూడా తీవ్రంగా స్పందించారు. సభ్యులపై ఆరోపణలు చేయొద్దని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు రూలింగ్ బుక్ చూపించి చెప్పారని గుర్తు చేశారు. సుద్దులు మాకు చెప్పడం కాదు వారి సహచర మంత్రికి కూడా చెప్పాలని సూచించారు.

# లగచర్ల కేసులో పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్

## మరో 24 మంది నిందితులకు కూడా బెయిల్

హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ :

వికారాబాద్ జిల్లా లగచర్ల ఘటనలో అరెస్టైన కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్ మంజూరైంది. లగచర్ల కేసులో నరేందర్ రెడ్డి ఏ1 నిందితుడిగా ఉన్నారు. పట్నం నరేందర్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఈ రోజు బెయిల్ మంజూరు చేసింది. అతనితో పాటు ఇదే కేసులో నిందితులుగా ఉన్న 24 మందికి కూడా కోర్టు బెయిల్ ఇచ్చింది. పట్నం నరేందర్ రెడ్డి రూ.50 వేల పూచీకత్తును సమర్పించాలని కోర్టు ఆదేశించింది. మిగతా రైతులు రూ.20 వేల వ్యక్తిగత పూచీకత్తును సమర్పించాలని తెలిపింది. ఈ కేసులో ఏ-2 నిందితుడిగా ఉన్న సురేశ్‌కు మాత్రం నాంపల్లి కోర్టు బెయిల్‌ను నిరాకరించింది.

# ఆటో డ్రైవర్‌గా మారిన మాజీ మంత్రి కేటీఆర్


హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ :



ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలం టూ బీఆర్ఎస్ కార్య నిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్ చేశారు. స్వయంగా ఆటో నడుపుతూ అసెంబ్లీకి చేరుకున్నారు. ఎమ్మెల్యేలను ఎక్కిం చుకుని కేటీఆర్ ఆటో నడుపుతున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. కేటీఆర్ తో పాటు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు అందరూ ఖాకీ చొక్కా లు వేసుకుని, చేతిలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ అసెంబ్లీ ఆవరణలో ఆందోళన చేశారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల హామీలను కాంగ్రెస్ నిలబెట్టుకోవాలని, ఆటో డ్రైవర్లకు అండగా ఉండాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏడాదిలో 93మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్యకు పాల్పడ్డారని, ఈ ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఆటో డ్రైవర్లకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, వారికి న్యాయం జరిగే వరకూ పోరాడతామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# విజయ్ మాల్యా ఆస్తులు అమ్మి

## 14 వేల కోట్లు బ్యాంకులకు జమ



**లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటన**

**నీరవ్ మోదీ నుంచి వెయ్యి కోట్లు వసూలు చేశామన్న కేంద్ర మంత్రి**

**మిగతా ఎగవేతదారుల నుంచి మరో 7 వేల కోట్లు రాబట్టామని వెల్లడి**

హైదరాబాద్ బ్యూరో, మెరిట్ న్యూస్ :

బ్యాంకు రుణాలను ఎగ్గొట్టి విదేశాలకు పారి పోయిన ఆర్థిక నేరస్థుల నుంచి ఈ ఏడాది రూ.22 వేల కోట్లు రాబట్టామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో వెల్లడించారు.పరారీలో ఉన్న వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు దేశంలో ఉన్న ఆస్తులను వేలం వేసి రూ.14 వేల కోట్లు బ్యాంకుల్లో జమ చేసినట్లు వివరిం చారు. అదేవిధంగా గుజరాత్ కు చెందిన వజ్రాల వ్యాపారి, బ్యాంకు రుణాల ఎగవేత దారు నీరవ్ మోదీ ఆస్తులు అమ్మి వెయ్యి కోట్లు వసూలు చేశామన్నారు. మిగతా ఎగవేతదారుల నుంచి ఏడు వేలకోట్లు వసూలు చేసి మొత్తంగా రూ.22,280 కోట్లు వివిధ బ్యాంకులకు జమ చేశామని చెప్పారు. ఇందుకోసం ఎన్ ఫోర్స్‌మెం ట్ డైరెక్టరేట్ (ఈడీ), బ్యాంకులు సంయు క్తంగా ముం బైలోని స్పెషల్ కోర్టును ఆశ్ర యించా యని తెలిపారు.ఎగవేతదారులకు సంబం ధించి ఈడీ అటాచ్ చేసిన ఆస్తులను స్పెషల్ కోర్టు ఆదేశాలతో బ్యాంకులు, ఈడీ అధికా రులు విక్రయించారని వివరించారు. మరో వజ్రాల వ్యాపారి మెహుల్ చోక్సీకి చెందిన రూ.2,566 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిందని, ఈ ఆస్తులను కూడా వేలం వేసేందుకు స్పెషల్ కోర్టు అనుమతి చ్చిందని చెప్పారు.